# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 24-11-2015**

తెలంగాణలో 231 మండలాల్లో కరువు తలెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపింది. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన కరువు మండలాలపై సమీక్ష జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి మీనా, సిఎంఓ ముఖ్య కార్యదర్శి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో వర్షపాతం బాగానే ఉందని నిర్ధారించారు. మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పూర్తిగా కరువు పరిస్థితులుండగా, కరీంనగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో పాక్షికంగా కరువున్నట్లు ప్రకటించారు. మొత్తం తెలంగాణలో 231 మండల్లాల్లో కరువు నెలకొన్నందున కేంద్రం రాష్ట్రానికి తక్షణం వెయ్యి కోట్ల రూపాయల సాయం అందించాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు. వెంటనే కేంద్ర బృందాన్ని పంపాలని కూడా విజ్ఞప్తి చేశారు....

**సిపిఆర్ఓ టు సిఎం**